ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు.

2. బ్రిక్స్ దేశాలు తమ ఆర్థిక బలాలను ఉద్యోగాలు, సంపద, శ్రేయస్సుగా మార్చేందుకు కలిసి పని చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

3. దేశంలో ఇప్పటివరకు 80 లక్షలకు పైగా బాలికలకు HPV టీకాలు వేసినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

4. ఛత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------------

## PM BILATERALS - BRICS

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు. ఇరువురు నేతలు పరస్పర ఆసక్తి ఉన్న పలు అంశాలపై చర్చలు అవకాశం జరుపుతారు. రష్యా-ఉక్రెయిన్ వివాదం, పశ్చిమ ఆసియాలోని పరిస్థితి, వాణిజ్య సంబంధాలు, ఇంధన సహకారం వంటి అంశాలపై చర్చిస్తారు. రేపు ప్రారంభమయ్యే బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈరోజు తెల్లవారుజామున న్యూ ఢిల్లీ చేరుకున్నారు. ప్రధానమంత్రి మోదీ ఈ సాయంత్రం ఇరాన్ అధ్యక్షుడు మసూద్

పెజెష్కియన్‌తో చర్చలు జరపనున్నారు. అధ్యక్షుడు పెజెష్కియన్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీకి చేరుకోనున్నారు. పశ్చిమ ఆసియాలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇరువురు నేతలు ప్రాంతీయ పరిణామాలతో సహా పలు కీలక అంశాలపై చర్చలు జరుపుతారు. ప్రధానమంత్రి మోదీ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌ను తో కూడా సమావేశమవుతారు.

**NSD**

**-------------------------**

**REV BRICS- BUSINESS FORUM**

బ్రిక్స్ దేశాలు తమ ఆర్థిక బలాలను ప్రజలకు ఉద్యోగాలు, సంపద, శ్రేయస్సుగా మార్చేందుకు కలిసి పని చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు. బ్రిక్స్ దేశాలు మానవాళిలో దాదాపు సగం మందికి, ప్రపంచ GDP లో దాదాపు 40 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయని అన్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ బిజినెస్ ఫోరం 2026 ప్రారంభోత్సవ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. ప్రపంచ వాణిజ్యంలో బ్రిక్స్ వాటా ఇప్పుడు నాలుగో వంతు ఉందని, బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యంలో భారత్ ఒక మూల స్తంభంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. స్వదేశీ తయారీ ఎగుమతులో ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ వస్తువులు అతిపెద్ద విభాగాలుగా ఉన్నాయని తెలిపారు. ముడి పదార్థాలు, క్రిటికల్ మినరల్స్ సహా ఒక దేశం ఉత్పత్తుల కోసం మరో దేశం తమ మార్కెట్లను తెరిచి ఉంచాలని బ్రిక్స్ దేశాలకు పీయూష్ గోయల్ పిలుపునిచ్చారు.

**BYTE – PIYUSH GOYAL**

**NSD**

**-------------------------**

**REV PM - VIVEKANNADA SPEECH**

1893 సెప్టెంబర్ 11న చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానంద ప్రసంగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్మరించుకున్నారు. స్వామి వివేకానంద ప్రసంగాన్ని ఒక సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ, ఆయన సందేశం మన దేశ నాగరికత, విశిష్ట

సంస్కృతి మూలాలను ప్రతిబింబించిందని అన్నారు. వివేకానంద స్ఫూర్తిదాయక మాటలు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**NSD**

**-------------------------**

**REV LEADERS - BRICS ARRIVAL**

న్యూఢిల్లీలో రేపు ప్రారంభమయ్యే 18వ BRICS శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపో న్యూఢిల్లీకి చేరుకున్నారు. భారత్, దక్షిణాఫ్రికా దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యంతో కూడిన ఆత్మీయ, చారిత్రక సంబంధాలను పంచుకుంటున్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. బ్రిక్స్ భాగస్వాములుగా, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలు, ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లేందుకు ఇరు దేశాలు దృఢంగా కట్టుబడి ఉన్నాయని పేర్కొంది. భారత్-ఉగాండాలు బలమైన స్నేహపూర్వక సంబంధాలను పంచుకుంటున్నాయని, ద్వైపాక్షిక బహుపక్షక రంగాలలో ఇరుదేశాల భాగస్వామ్యం పెరుగుతోందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, నైజీరియా విదేశాంగ మంత్రి బియాంకా ఒడుమెగ్వూ-ఒజుక్వూ, ఉరుగ్వే విదేశాంగ మంత్రి మారియో లుబెట్కిన్ కూడా ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు న్యూ ఢిల్లీ చేరుకున్నారు.

**NSD**

**-------------------------**

**BHUPENDER - FOREST MARTYRS DAY**

దేశవ్యాప్తంగా ఈ రోజు జాతీయ అటవీ అమరవీరుల దినం పాటిస్తున్నారు. దేశంలోని అడవులు, వన్యప్రాణులు, జీవవైవిధ్యాన్ని పరిరక్షణలో తమ ప్రాణాలను అర్పించిన అటవీ సంరక్షకులు, రేంజర్లు, సభ్యులకు ఈ రోజు ప్రజలు నివాళులర్పిస్తున్నారు. సుస్థిర భవిష్యత్తుకై తమ ప్రాణాలర్పించిన అటవీ అధికారులకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ నివాళులర్పించారు. దేశంలోని విస్తృత జీవ వైవిధ్యాన్ని అటవీ అధికారుల బృందం అంకితభావంతో కాపాడుతోందని సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. దేశ సహజ

సంపద రక్షణలో కార్చిచ్చులు, స్మగ్లర్లు, వేటగాళ్లతో పోరాడి తమ జీవితాలను త్యాగం చేసిన అధికారులను స్మరించుకుంటూ... చెట్లు, నదులు సహజ వనరులు మాత్రమే కాదని మానవాళికి జీవనాధార వ్యవస్థగా ఉన్నాయని భూపేందర్ యాదవ్ అన్నారు.

**NSD**

-------------------------

**HPV VACCINATION - MILESTONE**

దేశంలో ఇప్పటివరకు 80 లక్షలకు పైగా బాలికలకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (HPV) టీకాలు వేసినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. HPV సంక్రమణ, HPV సంబంధిత క్యాన్సర్ల నుండి రక్షించడానికి మరో ముందడుగు అని పేర్కొంది. ప్రతి టీకా దేశంలోని బాలికలను ఆరోగ్యకరమైన, క్యాన్సర్ రహిత భవిష్యత్తుకు మరింత చేరువ చేస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**GFF MUMBAI**

గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (GFF) 2026 ఏడవ సంచిక ఈరోజు ముంబైలో ముగుస్తుంది. "ప్రభావం చూపే సామర్థ్యం ఏజెంటిక్ AI, టోకనైజేషన్, క్వాంటం - సమ్మిళిత ఫైనాన్స్ కోసం విశ్వసనీయ, అనుసంధాన, ప్రపంచ వ్యవస్థలు" అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ఫెస్ట్ ను నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో విధాన రూపకర్తలు, నియంత్రణ సంస్థలు, కేంద్ర బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, ఫిన్‌టెక్ లు, సాంకేతిక కంపెనీలు, పెట్టుబడిదారులు, విద్యావేత్తలు తదితర ప్రపంచ భాగస్వాములు పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీలు ఈరోజు GFF ను ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

**NSD**

-------------------------

**FUR. REV BRICS - BUSINESS FORUM**

లోతైన సహకారం, బలమైన భాగస్వామ్యాల ద్వారా సుస్థిరతను పెంపొందించాల్సిన అవసరముందని కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ అన్నారు. ప్రతి దేశ ఆర్థిక వ్యూహంలో స్థితిస్థాపకత కేంద్రంగా మారిందని పేర్కొన్నారు. రేపు న్యూ ఢిల్లీ లో ప్రారంభమయ్యే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈరోజు జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో మంత్రి ప్రసంగించారు. బ్రిక్స్ సమావేశం వైవిధ్యమైన వనరులు, మార్కెట్లు, సామర్థ్యాలు, అనుభవం కలిగిన ఆర్థిక వ్యవస్థలను ఒక చోటుకు చేర్చుతుందని అన్నారు. ఈ కూటమి విధానాలను పోల్చుకునేందుకు, కీలకమైన ఏర్పాట్ల బలోపేతానికి, సభ్య దేశాల ఎంపికలను విస్తృతం చేసేందుకు ఒక వేదికను అందిస్తుందని పేర్కొన్నారు. సంస్థాగత సహకారంలోకి ప్రవేశించి BRICS కూటమి 20 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ఈ ఏడాది బ్రిక్స్ కు ఒక మైలురాయి అని అన్నారు.

**BYTE: DR. S. JAISHANKAR**

**NSD**

-------------------------

**IMD WEATHER**

ఛత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, జార్ఖండ్, కేరళం, మాహే, మధ్య ప్రదేశ్, ఉత్తరాఖండ్, విదర్భ, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లలో రేపటి వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాబోయే రెండు రోజులలో తెలంగాణ, అండమాన్ నికోబార్ దీవులు, బీహార్, రాజస్థాన్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, సిక్కింలలో ఇలాంటి పరిస్థితులే కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**CRICKET WOMENS ASIA CUP**

మహిళల ఆసియా కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగే రెండో సెమీ-ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్, శ్రీలంక జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మొదటి సెమీ-ఫైనల్ మ్యాచ్ లో భారత్ 40 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై విజయం సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. 150 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. భారత ఓపెనర్ షఫాలీ వర్మ 40 బంతుల్లో 64 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' గా నిలిచింది.

**NSD**

**-------------------------**

**9/11 REMEMBRAMCE**

అమెరికాపై 2001 సెప్టెంబర్ 11 న అల్-ఖైదా చేసిన ఘోరమైన దాడులకు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ  దాడులలో మరణించిన దాదాపు 3 వేల మందిని స్మరించుకుంటూ, వారికి అమెరికన్లు నివాళులర్పిస్తున్నారు. అమెరికాలో 2001 నాటి అల్-ఖైదా విమాన హైజాకింగ్ ల విషాద ఘటనను గుర్తుచేసుకుంటూ దేశవ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అల్-ఖైదా హైజాకర్లు  నాలుగు ప్యాసింజర్ విమానాలను ఆయుధాలుగా మార్చుకున్నారు.

**NSD**

**-------------------------**

**IRAN HORMUZ DRONE**

హోర్ముజ్ జలసంధిలో అమెరికాకు చెందిన మానవరహిత ఉపరితల వాహనాన్ని తమ నౌకాదళం లక్ష్యంగా చేసుకుందని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (IRGC) పేర్కొంది.

**NSD**

**-------------------------**

**SWATI DP-I**
**11/09/2026**
**FUR. REV BRICS-BUSINESS FORUM**

External Affairs Minister Dr. S. Jaishankar has said that resilience has become central to every nation's economic strategy, along with the need to foster and promote sustainability through deeper cooperation and stronger partnerships. Addressing the BRICS Business Forum in New Delhi this morning, ahead of the BRICS Leaders' Summit beginning tomorrow, Dr. Jaishankar said BRICS brings together economies with diverse yet complementary resources, markets, capabilities and experience. He said the grouping provides a platform to compare approaches, strengthen substantive arrangements and widen the choices available to member countries.The External Affairs Minister said, this year marks a milestone for BRICS as the grouping completes 20 years of institutionalised cooperation. He said BRICS has evolved substantially over the years in terms of its membership, agenda and mechanisms of cooperation. He added that India's chairship this year seeks to carry this evolution forward under the theme, "Building for Resilience, Innovation, Cooperation and Sustainability."

**(BYTE: DR. S. JAISHANKAR)**
**ANUPAM/ANKIT/ANAND/SUPARNA/1145**

**SWATI DP-I 11.09.2026**

**BHUPENDER-FOREST MARTYRS DAY**

National Forest Martyrs Day is being observed today. The day honors the brave forest guards, rangers, and community members who lost their lives protecting the country's forests, wildlife, and biodiversity.

Environment, Forest and Climate Change Minister Bhupender Yadav paid tribute to the forest officers who made the supreme sacrifice for a sustainable future. In a social media post, Mr Yadav said, India's extensive biodiversity is guarded by a dedicated workforce of forest officers. Remembering the fearless officers who laid down their lives fighting forest fires, smugglers, and poachers to protect the country's natural wealth, Mr Yadav said that trees, wildlife, and rivers are not merely natural resources, but form the life-support system for humanity. <><><>

**SAUMYA/1011 HRS**

**SWATI DP-I 11.09.2026**

**REV LEADERS-BRICS ARRIVAL**

South African President Cyril Ramaphosa and Ugandan Vice President Jessica Alupo have arrived in New Delhi to attend the 18th BRICS Summit, which begins tomorrow. Union Minister Jayant Singh received the two leaders at the airport.

The Ministry of External Affairs said, India and South Africa share warm and historic ties, anchored in a Strategic Partnership. It added that the two countries remain firmly committed, as BRICS partners, to advancing the interests and aspirations of the Global South.

On India-Uganda relations, the Ministry said, the two countries share warm and friendly ties rooted in a shared history, with a growing partnership in both bilateral and multilateral spheres.

Meanwhile, Nigerian Foreign Affairs Minister Bianca Odumegwu-Ojukwu and Uruguayan Foreign Minister Mario Lubetkin have also arrived in the national capital to attend the summit. Mr. Lubetkin will represent the Community of Latin American and Caribbean States (CELAC) at the BRICS Summit.

**SAUMYA/SUPARNA/ANKIT/1027 HRS**

**SWATI DP-I 11.09.2026**

**HPV VACCINATION-MILESTONE**

India has crossed the significant milestone of 80 lakh Human Papillomavirus (HPV) vaccinations, marking another major step towards strengthening preventive healthcare and protecting against HPV infection and HPV-associated cancers. The Ministry of Health and Family Welfare said that every vaccination brings India closer to a healthier and cancer-free future for its daughters. <><><>

**SAUMYA/ANKIT/1040**

**SWATI DP-1 11/09/2026**

**REV BRICS-BUSINESS FORUM**

Union Commerce and Industry Minister Piyush Goyal has called upon BRICS nations to work together to translate their economic strengths into jobs, wealth and prosperity for their people. He said BRICS countries represent nearly half of humanity and around 40 percent of global GDP. Addressing the opening session of the BRICS Business Forum in New Delhi, Mr Goyal said BRICS now accounts for nearly one-fourth of global trade, with India emerging as an important pillar of intra-BRICS trade. The Union Minister said engineering goods and electronics constitute the largest segments of India's manufactured exports. He added that India, known as the pharmacy of the world, sees BRICS as an important market for pharmaceuticals and other Indian products. Mr Goyal stressed that trade among BRICS partners should be deep, resilient and supported by diversified supply chains, ensuring that trade does not become an impediment to the growth and well-being of people in member countries. He also called for BRICS nations to open their markets to each other's products, including raw materials and critical minerals.

**(BYTE – PIYUSH GOYAL)**

Addressing the gathering, External Affairs Minister Dr. S. Jaishankar said this year marks a milestone for BRICS as the grouping completes 20 years of institutionalised cooperation. Dr. Jaishankar said BRICS has evolved substantially over the years in terms of its membership, agenda and mechanisms of cooperation. He added that India's chairship this year seeks to carry this evolution forward under the theme "Building for Resilience, Innovation, Cooperation and Sustainability."<><><>

**ANAND/ANKIT/ANUPAM//1100**

**SWATI** **DP I**
**11.9.26**

**PM BILATERALS-BRICS**

Prime Minister Narendra Modi will hold bilateral talks with Russian President Vladimir Putin in New Delhi this afternoon. The two leaders are expected to discuss a range of issues of mutual interest. The Russia-Ukraine conflict, the situation in West Asia, trade relations and energy cooperation are expected to come up for discussions between the two leaders. President Vladimir Putin arrived in the national capital in the early hours today to attend the BRICS Summit, which begins tomorrow.

Prime Minister Modi will hold talks with Iranian President Masoud Pezeshkian this evening. President Pezeshkian is scheduled to arrive in New Delhi this afternoon. The meeting assumes significance in view of the prevailing situation in West Asia. Regional developments are expected to be among the key issues discussed by the two leaders.

Prime Minister Modi is also scheduled to meet United Nations Secretary-General Antonio Guterres during his engagements in National Capital.

Prime Minister Modi in a social media post today said that over the next few days, leaders from around the world will gather for the BRICS Summit. Mr Modi expressed confidence that the summit will witness positive and meaningful discussions on various issues, with the welfare of the world as the guiding objective. <><><>

**SUPARNA/ANKIT/ANUPAM/1053 HRS**

**SHUKLA MP-II 11.09.2026**

**9/11 REMEMBRANCE**

Twenty-five years after the deadliest attack on U.S. soil, Americans are pausing to remember the nearly 3,000 victims of 9/11. Ceremonies and events are taking place across United States to mark the sombre anniversary of the 2001 al-Qaeda hijackings that forever changed the nation. On 11th of September, 2001, four hijacked passenger planes were used as weapons. Two crashed into the Twin Towers of the World Trade Center in New York, a third hit the Pentagon just outside Washington D.C., and a fourth went down in a field in Shanksville, Pennsylvania, after passengers fought back.

The attacks killed 2,977 people, not including the 19 hijackers. The victims included citizens from 77 countries and 441 first responders in New York City. The US response to the attacks included a military invasion of Afghanistan to dismantle al-Qaeda and hunt down its leader, Osama Bin Laden, who was killed in a 2011 raid in Pakistan.

**NANDINI/NET/0747**

**SHUKLA MP-II 11.09.2026**
**IRAN HORMUZ DRONE**

Iran’s Islamic Revolutionary Guard Corps (IRGC) has said that its naval forces targeted a US unmanned surface vehicle in the Strait of Hormuz, calling it an aggressive mission. The IRGC said it captured the Saildrone one of the US Army's most modern, smart unmanned submarines at the entrance of the Strait of Hormuz. It also reiterated that the Strait of Hormuz is closed and under Iranian control, warning that any “hostile presence” in the waterway would be targeted. The US military said one of its underwater drones had malfunctioned during a regional survey but did not confirm whether Iran had seized it.

Iran also said vessels entering a planned “restricted zone” without coordination would face sanctions, including being denied future access to the Strait of Hormuz and related port, insurance and other services.

**NANDINI/IANS/0809**

**WOMEN'S ASIA CUP CRICKET**

In Cricket, India produced a brilliant all-round performance to thrash Bangladesh by 40 runs in the first semi-final of the Women’s Asia Cup 2026 at the Dubai International Cricket Stadium tonight. India's victory secured their place in the Women's Asia Cup 2026 final, with the second semi-final between Sri Lanka and Pakistan determining their opponents.

Chasing a target of 150 runs, Bangladesh struggled to build

In the second semi-final tomorrow, Pakistan will face Sri Lanka at the Dubai International Cricket Stadium. The match will start at 8PM Indian Standard Time. The winner of that contest will meet India in the final on Sunday. With strong all-round contributions and a dominant bowling display, India have underlined their credentials as favourites to lift the Women’s Asia Cup 2026 title.

**CRICBUZZ/NET/0003HRS**

**SHUKLA::KAVITA MP-I**
**11.09.2026**
**GFF MUMBAI (WITH V/C)**

The seventh edition of the Global Fintech Fest (GFF) 2026 will conclude in Mumbai today. The theme of GFF 2026 is “Potential to Impact: Agentic AI, Tokenisation, Quantum - Trusted, Connected, Global Systems for Inclusive Finance.” More from our correspondent:

**(V/C - PRARTHNA)**

"***The four-day GFF has brought together policymakers, regulators, central banks, financial institutions, fintechs, technology companies, investors, academia and other global stakeholders to deliberate on the future of fintech.***

***Union Minister for Finance and Corporate Affairs Nirmala Sitharaman and Union Minister Nitin Gadkari are scheduled to address the GFF today.***

***Yesterday, eminent speakers, including Union Minister Jyotiraditya Scindia, RBI Governor Sanjay Malhotra, SEBI Chairman Tuhin Kanta Pandey, former UIDAI Chairman Nandan Nilekani and SBI Chairman C. S. Setty, addressed sessions on Agentic AI, tokenisation and quantum technology.PRARTHNA, AKASHVANI NEWS, MUMBAI."***

**<>C PRARTHANA/MUMBAI/MAIL/0755**